# పసిడి హృదయాలు

ఆవేళ హైస్కూల్లో పరీక్షా ఫలితాలు ప్రకటించే రోజు. కలవల్లో రోజులు నిమిషాల్లా గడిపి ఏనాడూ ఉదయం ఎనిమిది గంటల వరకు లేవని వాసు ఆవేళ అందరికన్న ముందు లేచాడు.

గంటలో దిన కృత్యాలన్నీ పూర్తిచేసి తల్లిచేత ముస్తాబు చేయించుకున్నాడు వేడి వేడి టిఫిను తిని తండ్రితోపాటు కారులో బయలుదేరాడు.

హైస్కూలుకి దగ్గరలోనే వుంది రంగనాథంగారి షుగర్ ఫ్యాక్టరీ! తనెక్కడికో పనుండి వెడుతున్నానని పరీక్షా ఫలితాలు చూసుకున్నాక ఫ్యాక్టరీ దగ్గరకి రిక్షాలో రమ్మని పదిరూపాయల నోటు కొడుక్కిచ్చి వెళ్ళిపోయాడాయన

అప్పటికింకా తొమ్మిది కాలేదు. మరో రెండు గంటలకి కాని ఫలితాలు ప్రకటించరు. ఈ లోపల తాను తొందరపడి వచ్చినందుకు సిగ్గుపడ్డాడు వాసు. అక్కడ నిరీక్షించేదానికి బదులు స్నేహితుల్ని కల్సుకుందామని బయలుదేరాడు.

గాబర్డిన్ పేంటు, రేయాన్ షర్టు, దానిమీద షై.... నల్లగా నిగనిగలాడే బూటు, వీటితో ధనవంతుల ఆడంబరం ప్రస్ఫుటమౌతోంది. అలంకారానికి తోడు అందచందాలు.... ఆకర్షణ కల్గిస్తుంటే కాలి నడకను పోతున్న వాసుపై అందరిదృష్టులు నిగిడించి వున్నాయంటే ఆశ్చర్యంలేదు.

"రిక్షా కావాలా బాబూ!" బక్కపేగుల రిక్షావాడు ఆశగా అడిగాడు ఒకసారి వాడి నాపాద మస్తకం చూసి "వద్దు" అని ముందుకి నడిచాడు.

ఆ పసి వయస్సులోనే మనిషిని మనిషే వాహనంగా ఉపయోగించుకోవటం ఏహ్యమని అతని జన్మ సంస్కారం బోధించింది. పదిహేనేళ్ళ వాసు స్వంతంగా ఆలోచించగలడు. మంచిచెడ్డల్ని విమర్శించి తెలుసుకోగల శక్తి అతనికి పుట్టుకతోనే వచ్చినట్లుంది. తండ్రి ధనికదాహంతో చేసే అకృత్యాల నతడసహ్యించుకుంటాడు. కాని, తండ్రి కెదురునీతులు చెప్పే వయస్సు తనకు లేదని, పెద్దవాడయ్యాక తను ఆదర్శవంతంగా జీవించటమొక్కటే తన కర్తవ్యమని అతడు నిశ్చయించుకున్నాడు.

అతని గుణగణాలు చాలమంది నాకర్షించాయి. స్కూల్లో అందరికి అతను తలలో నాలుక. ఆ ప్రత్యేకత ధనికుల బిడ్డని కాకుండ అతని వ్యక్తిత్వ శీలమే కారణమవటం ముదావహం. దానికసూయపడే ఇద్దరు ముగ్గురు ధనిక సంతానం తప్ప తక్కిన వారందరికీ అతనంటే ప్రత్యేకాభిమానం వుంది.

రచన:

తటవర్తి

ఒక స్నేహితునింటికి వెళ్ళాడు వాసు. అప్పుడే అతనుకూడ ముస్తాబవుతున్నాడు. వాళ్ళమ్మ వాసుని పొగడుతూ," నువ్వు, మావాడు ప్యాసు కాకపోతే యింకెవరు ప్యాసవుతారోయ్!" అంది.

"మేమెట్లాగా ప్యాసవుతాం లెండి కాని, స్కూలు ఫస్టు రావటానికి చాలమంది పోటీపడి చదివారు. అది బహుశ 'రాజు'కే వస్తుందనుకుంటున్నాం...." అన్నాడు వాసు

"రాజెవరు?" అనిఅడిగింది.

"రిక్షా కనకయ్య లేడూ! వాళ్ళబ్బాయమ్మా! అందరికంటె బాగా చదువుతాడు ఎప్పుడూ వాడిది ఫస్టు వాసు దిసెకండు...." అన్నాడు వాసు స్నేహితుడు.

ఆమె ముఖ భావాలు గ్రహించి, "మేం వెడతామండీ" అని లేచాడు వాసు ఆవిడ తలూపింది, ముఖం చిట్లించుకుంటూ. స్నేహితులిద్దరూ బయలుదేరారు. దారిలో మరో పలుగురు మిత్రులు కలిసారు ఎవరు మాట్లాడినా ఫలితాల గురించే!

ఫేలయిన యిద్దరు ముగ్గురు తప్ప ఫలితాలు చూసి అంతా ఎగిరి గంతు వేసారు. అంతా వూహించినట్లుగానే రాజుకి ఫస్టు, వాసుకి సెకండు వచ్చింది" ఫలితాల శాతం ఆ సంవత్సరం అభివృద్ధిలో నుండటం అందరికీ ఆనందదాయకమైంది. ఉపాధ్యాయులనుంచి ఆశీర్వాదాలు, అభివందనలు అందుకున్నారు విద్యార్థులు.

ఇంత ఆనందంలోను ముఖ్యంగా అభినందనలనందుకోవలసిన వ్యక్తి రాకనే పోవటం అందరికంటె ముందు గుర్తుకొచ్చింది వాసు కొక్కడికే!

"ఒరేయ్, మీగంతులు మీవేకాని .... రాజు నెవడైనా పిల్చుకొచ్చారరా!" అన్నాడు వాసు అంతా నోళ్ళుమూసుకుని తప్పుచేసిన వాళ్ళల్లా వుండిపోయారు.

శీను మాత్రం "నేను పొద్దున్న చెప్పానురా! కాని, వాళ్ళనాన్నకు ఒంట్లో బాగుండలేదని....మనల్ని చూసి రమ్మని చెప్పాడు...." అన్నాడు.

"అయితే, మనమే వెళదాంపదండి...." వాసు నాయకత్వంలో చక్కని క్రమశిక్షణ వుంది అంత తమయిళ్ళకయినా వెళ్ళకుండా అతన్ననుసరించారు మైలు దూరం నడిచి రాజువాళ్ళిల్లు చేరుకున్నారు.

"రాజూ! నువ్వు ఫస్టు క్లాసులో ప్యాసయ్యావని" చెపుదామని వెళ్ళినవాళ్ళంతా అక్కడి పరిస్థితి చూసి మ్రాన్పడిపోయారు. రాజు తండ్రి చావు బ్రతుకుల సంధ్యలో వున్నాడు. రాజుకళ్ళల్లో నీళ్ళు....మిత్రుల హృదయాల్ని కలచివేసాయి. వాడిన పువ్వులయ్యాయి వాళ్ళముఖాలు.

వెంటనే డాక్టరుకోసం పరుగెత్తాడు వాసు. వాసుతో చనువుగా తిరిగే రాము మిత్రులందరికీఒకవిషయం రహస్యంగాచెప్పాడు.

వెంటనే అంతా అక్కడనుండి పుడాయించారు. వాసు డాక్టరుతో తిరిగి వచ్చేసరికి రాజుమాత్రం దిగాలుపడి వున్నాడు.

డాక్టరు పరీక్షించి అర్జంటుగా కావలిసిన మందులకి చీటీ వ్రాసిచ్చాడు. వాసు అడిగిన ప్రశ్నకి "నలభై రూపాయిలవుతాయి" అన్నాడు తాపీగా.

రాజూ, వాళ్ళమ్మ హతాశులై నేలకిర చూసుపోయారు

ఏదో సహాయానికి వచ్చిన వాసు గడపదాటి బయటకు వస్తుంటే మిత్రబృందం వచ్చివాలింది రాము ముప్పయి రూపాయలు అతనిచేతుల్లో ఉంచేసరికి వాసు నిర్ఘాంత పోయాడు.

అతనడిగే లోపలే, "మేము పరీక్షలు ప్యాసయ్యామని మా వాళ్ళంతా యిచ్చిన బహుమతులురా! ఈఆపదలో రాజుకి సహాయం చేయటంకన్నా మన కానంద మేముంటుంది?" అని రాము అనేసరికి వాసు పరమానంద భరితుడయ్యాడు. అతనికప్పుడే తండ్రియిచ్చిన పదిరూపాయలనోటు గుర్తుకొచ్చింది. జేబులోంచితీసి ఆంతసొమ్మూ రామకిచ్చి త్వరగా మందులు తెమ్మని నలుగురిని పంపాడు వాసు.

ఇదంతా చూస్తూ రాజు ఆశ్చర్యానందాల మధ్య కొట్టుకులాడుతున్నాడు. అతని కన్నీళ్ళు తనకర్చీఫ్‌తో తుడుస్తూ "ధైర్యంగావుండరా రాజూ! మేమంతా లేమూ? మంచి మనసులున్నవాళ్ళకి దేవుడెప్పుడూ అన్యాయం చెయ్యడు....నీలాంటి మిత్రుడున్నందున మేమంతా గర్విస్తున్నాం...." అన్నాడు వాసు.

ఆ ఆంతర్యాలలో ఊహాతీతమైన అనుబంధం....రాగానికి తాళానికి వున్నంత సామీప్యం కలది. పూవుకు తావికి ఎంత దూరం? వెలుగుకి నీడకి ఎంతదూరం?.... ఆ హృదయాలకి అంతేదూరం.

గిరుక్కున మందులతో తిరిగివచ్చారు మిత్రబృందం. అందరి దృష్టులు రోగి మీదనే నిల్చివున్నాయి.

డాక్టరు తన కర్తవ్యం నెరవేర్చుతున్నాడు.

స్నేహితులు తమధర్మం పాటించారు.

కాలచక్రం తనపనిలో నిమగ్నమైంది. ప్రకృతి బాధగా నవ్వింది.

సర్వం మర్చిపోయి పవిత్ర హృదయాలతో చేసిన అసత్సహాయం విధిని రంజింపజేయలేక పోవటం డాక్టరుకే బాధ కలిగించింది....సుఖ దుఃఖాల రెంటికీ ఎంతటి సంబంధమో తెలియని ఆ మృదు హృదయాలకు అనుభవించక తప్పలేదు ఆ ఖేదాన్ని. ..

పదిరోజులు గడిచాయి.

స్కూళ్లు తెరిచారు! అంతా క్రొత్తక్లాసుల్లోకి నూతనోత్సాహంతో చేరుతున్నారు. వాసు మిత్రబృందానికి రోజూ రాజు ఇంటికి వెళ్ళి అతనికి ధైర్యంచెప్పి ఓదార్చటం తప్పని సరి యైంది. అంతచిన్న వయసులోనే రాజు వేదాంతిలా మాట్లాడటం అందరికి బాధ కల్గించదూ?

"....అమ్మ కూలిచేసుకొని బ్రతుకుతుంటే నేనింకా చదువుకోవటమెట్లా?- నాపై వుండే ప్రేమచేత మీరట్లా బాధపడుతున్నారుకాని. నాలాంటి వాడికి ఎల్లకాలం చదువుకోటానికి వీలవుతుందా? ఎక్కడయినా పనిచూసుకుంటాను...." అన్నాడు రాజు.

అంతా నిర్ఘాంత పోయారు. "మనం చిన్నవాళ్ళం. మనం చేయగలిగిన పనులేముంటాయిరా! ఈ సంత్సర మెట్లాగో కష్టపడి చదువుతే స్కూలుఫైన లయిపోతుంది. తర్వాత ఏ బాధలయినా పడొచ్చు. ఇంతవరకు చదివిన చదువు బూడిదలో పోసిన పన్నీరయిపోదూ?" అన్నాడు వాసు.

"అయినా చేయగలిగిందేముంది? మీరు నాకు చేయగల సహాయమొక్కటే! మీ నానగార్లెవరయినా కనికరించి చిన్నపని ఏదయినా యిచ్చేలా చెయ్యటమే!"

వీల్లేదు. నువ్వెట్లా చదవ్వోచూస్తాను. హెడ్‌మాష్టారుతో చెప్పి నీకు స్కాలర్‌షిప్పు వచ్చేలాచేస్తాను. మన మిత్రులంతా కలసి పుస్తకాలు ప్రోగుచేస్తాం. నీలాంటి తెలివైన విద్యార్థిని చూస్తూ చూస్తూ జారవిడుచుకోటాని కెవ్వరూ ఒప్పుకోరు...."

ఇట్లా వాదించిన వాసు అక్షరాల తన మాటలు నెరవేర్చుకున్నాడంటే ఆశ్చర్యమేముంది? ఆపసి హృదయాల కోర్కెలను సఫలీకృతం చేసాడు. రాజు చదువు నిరాఘాటంగా సాగిపోయింది.

కాలచక్రం గిర్రున ఓ వలయం చుట్టింది.

పరీక్షాఫలితాలు పదేరోజుల్లో దగ్గరికి వస్తున్నాయి. మిత్రులు స్వాతివానకు ముత్యపు చిప్పలయ్యారు.

ఈలోపల వాసుకు తెలియకుండానే అతని తండ్రిని రాజు కల్పాని ఫ్యాక్టరీలో ఏదయినాపని యిప్పించమని కోరటం, అతనికి గుణగణా లివివరకే తెల్పిన వాసు తండ్రి నెల కేభై రూపాయలిచ్చే పద్ధతిమీద ఓ చిన్న ఉద్యోగం అతనకివ్వటం జరిగిపోయింది.

తర్వాత ఆ విషయం తెలిసిన వాసు రాజుపై మండిపడ్డాడు. "ఏం చేయను చెప్పు? అమ్మ ఒక్కతే కష్టపడుతోంది. ఇప్పటికయినా నేను పోషించి సహకరించక పోతే ఆమె బ్రతుకేంగాను? ఈ గడ్డురోజుల్లో నాబోటి పేదవాడికి, చిన్న ఉద్యోగం దొరకట మంటే మాటలా? అదృష్టంకొద్దీ మీనాన్న గారాపని యిచ్చారు...." అన్నాడు రాజు చిరునవ్వుతోనే.

వాసు ముఖం చిట్లించి, "అంతేలే! గొడ్డుచాకిరీ చేయటం అలవాటయిన! నీకు అంతకన్నా మంచి ఉద్యోగం దొరకదు. కొన్నాళ్ళుపోతే మా నాన్న చేయించుకునే పను లెటువంటివో తెలుస్తాయి. అప్పుడే బుద్ధి తెచ్చుకుందువుగాని........" అన్నాడు మందలింపుగా.

"నేనూరికే చేస్తున్నానా? దానికి ప్రతిఫలం ముడుతోందిగా! చూడు వాసూ! నీవు చేసిన ఉపకృతికి నే నాజన్మాంతం మీ

(తరువాయి 19వ పేజీలో)

## పసిడి హృదయాలు

(14 వ పేజీ తరువాయి)

యింట్లో చాకిరీ చేసినా ఆ ఋణాన్ని తీర్చు కోగలనా? నన్నీ విధంగా నేనాత్మ తృప్తిపడనీ" అన్నాడు రాజు మందహాసంతో.

"ఇట్లాంటి వెర్రిమొర్రి మాటలు మాట్లాడావంటే నీతో మాట్లాడనంతే! మన స్నేహాన్ని ఋణాలు, తీర్మానాలు అనే వాటితో జతపర్చావంటే నన్ను తప్పుగా అర్థం చేసుకున్నావను కోవలసి వస్తుంది."

"వాసూ! నీ ఉన్నత హృదయం అర్థం కాక కాదు నేనట్లా అన్నది. కృతజ్ఞతలేని ఉపకారం ఫలితంలేని ప్రయత్నంలా వుంటుంది. నీలాంటి మంచి హృదయంగల వ్యక్తి ఒక ధనవంతు లింట్లో వున్నందుకు నాలాంటి పేదవాళ్ళెంతమందో చేసుకున్న పుణ్యఫలమే! నీవు చిరాయువుగా వర్థిల్లి." ఆపైన మాట్లాడనీయకుండా రాజు నోరు మూసాడు వాసు

ఆపరిష్వంగంలో విశ్వజనీనమైన రాగానుభూతితో ఇద్దరి హృదయాలు స్పందించాయి.

తర్వాత రోజూ మిత్రులిద్దరూ కల్సుకొని కష్టసుఖాలు చెప్పుకునేవారు ఫ్యాక్టరీలో పనిఎట్లావుంటోందని గ్రుచ్చిగ్రుచ్చి అడిగినా చాల హాయిగా వుంటోందనేవాడు రాజు, ఒకనాడు నమ్మలేక తానే ఫ్యాక్టరీకి వెళ్ళిచూద్దామనుకుంటున్నాడు వాసు. అప్పుడే అతని మేనమామ రావటం, ఆటు తర్వాత ఆలోచనకైనా వ్యవధిలేకుండా వాళ్ళత్తయ్యవాళ్లు అతన్ని చూడాలంటున్నారని, శెలవలేకదా హైదరాబాదు రమ్మనమని బలవంతం చేయటంజరిగింది. తల్లిదండ్రులు కూడ వంతపాడటంతో వాసు బయలుదేరక తప్పలేదు.

వెళ్ళేటప్పుడు కనీసం రాజుతో చెప్పి వెడదామన్నా వాసుకి వీలుపడలేదు. పది రోజులలో వచ్చేద్దామనుకున్న వాసు పరీక్ష ఫలితాలు పడిన తర్వాతగాని రావటానికి వీలులేక పోయింది. మిత్రులిద్దరూ ఎక్కువ మార్కులతో ప్యాసయ్యారు. వచ్చాకకూడ వాసుకి క్షణం తీరిక లేదు. కాలేజీ కప్లికేషన్లు పెట్టడం మొదలైన పనులలో నిమగ్నమైపోయాడు.

కాలేజీలో చేరిన మరునాటికతనికి కొంచెం రాజు విషయం ఆలోచించటానికి వీలు చిక్కింది.

ఇన్నాళ్ళనుంచి రాజు తమ యింట్లోనే కనిపించటం వాసుకాశ్చర్యం కలిగించింది. అడిగితే రంగనాధంగారు అక్కడుండమన్నారని చెప్పేవాడు. వాసు యింట్లో వున్నంతసేపు రాజు తీరికగా వున్నట్లే కనపడటంవల్ల అతని కనుమానాస్పదంగా లేదు

కాని, ఒకనాడు పొద్దున్న అన్నంతిని కాలేజీకి బయలుదేరుతున్న వాసు హాల్లో తన బూటుకి పాలిష్ చేస్తున్న రాజుని చూసేసరికి కంపించిపోయాడు.

"రాజూ!" అని గట్టిగా కేకవేసాడు. ఆ కేక కంతా ఉలిక్కిపడ్డారాయింట్లో

చేతిలో బూటుతో తలదించుకొని వుండిపోయాడు రాజు. "ఏన్నాపని చేయమని చెప్పిందెవరు?" అని గట్టిగా అడిగాడు వాసు. రాజు మాట్లాడలేదు.

అంతకుముందే అతని కేకవిని వచ్చిన తల్లి "నేనే చెప్పానురా! ఇంతలోకే ఏం కొంపమునిగిందని ఆగావు కేకలు. హాడలి చచ్చా.. ఇంతోటి చదువుకి పరువు తక్కువ రాదులే! రంగడు వూరికెళ్ళాడు. నాలుగు రోజులనుంచి పనిలోకిరావటంలేదు అందుకని. కొంచెం సహాయంగా వుంటాడని మీ నాన్నే రప్పించారు...." అని చేతులూపుకుంటూ ఎవరికో పనిపురమాయించటానికి వెళ్ళిపోయింది.

వాసుకళ్ళలోకి నీళ్ళుచిందాయి. "ఛీ! ఛీ! నువ్వూ ఓ మనిషివేనా!...." అని రాజు చేతిలోని బూటులాక్కొని తొడుక్కొని విసవిస నడుస్తూ వెళ్ళిపోయాడు.

తల్లి చేయించుకుంటున్న పనులదృష్ట్యా ఆమెని "నువ్వూ ఓ మనిషివేనా!" అని అన్నాడో, లేక అభిమానం చంపుకొని తానా చాకిరీ చేస్తున్నాడని తననే అట్లా అన్నాడో నిర్ణయించుకోలేని పరిస్థితిలో రాజు విషాదంగా నవ్వుకున్నాడు.

కాలేజీలో వున్నాడన్న మాటేకాని వాసు మనస్సు మనస్సులో లేదు. మధ్యాహ్నం యింటికి వచ్చేశాడు చికాకుతో. రాజులేడు. ఇంకో పనిమనిషినిపిల్చి రాజు అక్కడ ఏం చేస్తున్నదీ, ఎన్నాళ్ళనుంచి వుంటున్నది అడిగి తెలుసుకున్నాడు. అతనికి మతిపోయినట్లయింది తెలివితేటలు, విజ్ఞాన వికాసాలు, ఆత్మ గౌరవంవున్నరాజు ఒక యింట్లో అర్థమైన చాకిరీ చేస్తూ కుక్కిన పేనులా పడివున్నాంటే దానికి తగిన కారణం ఏముంది?-దరిద్రంతప్ప

"ఏమిటిది భగవాన్? తల్చుకుంటే రాజుకి మరెక్కడయినా పని దొరక్కపోతుందా? రాగబంధముతో కట్టివేసుకున్న నారాజు నా యింట్లోనే ఒక క్షుద్ర జీవిలా జీవించటం నాకుకాక వాడికా అవమానం? ఈ అవస్థనుండి తప్పించాలంటే ఎట్లా? నేనెంతకటువుగా మాట్లాడినా అభిమానం తెచ్చుకోని రాజుని ఎట్లా యీ యమకూపం నుంచి బయటకు పంపాలి?...." వివిధమైన ప్రశ్నలతో మస్తిష్కం వేడెక్కి పిచ్చివాడిలా తయారయ్యాడు వాసు. తానెంత వాదించినా అదే మందహాసంతో తనను సమాధానపర్చటానికి చూస్తాడు, తన కంఠశోషతప్ప ప్రయోజన ముండదు.

ఈ రాగబంధం అడ్డు వచ్చినంతకాలం యీ అంపపుకోత తప్పదు. ఈ విధంగా అతను చరిత్రహీనుడై, అభిమాన హీనుడై కూలివాడుగా వుండిపోతే తానతని భవిష్యత్తులో ఉజ్వల దీపికలా వెలిగిదామనుకున్నా ఆశలు నిర్వీర్యమవుతాయి.

అవును! రాజు నెట్లాగైనా తన యింటి నుంచి పంపేయాలి. అంతకుతప్ప గత్యంతరంలేదు మానవుడికి అవసరం కొంత తీరుతున్నంత కాలం ఉదాత్తమైన ఆలోచనలు రావు. అవసరం లుప్తమయినప్పుడు

అవకాశాలకోసం అర్రులు చాస్తాడు. ఆ పరిస్థితి కల్పించాలి మామూలుగా కాదు. అభిమానంతో, ఆత్మ విశ్వాసంతో కూడిన దయి వుండాలి.

అదే తన కర్తవ్యం! వాసుయీనిశ్చయానికివచ్చి అవకాశానికై అన్ని పద్ధతులు అవలంబిస్తున్నాడు. తననోటితో చెప్పలేక పోయినా పరోక్షంగా రాజుపై అన్నిపనులు పడేలా యత్నించేవాడు. ఆ శ్రమవల్ల భయపడి రాజు పారిపోతాడనుకున్న వాసు ఆశలు వమ్మయ్యాయి. తల్లి దండ్రులు చివాట్లుపెడుతూ అస్తమానం గొడ్డుచాకిరీ చేయించుకుంటున్నా అదే మందహాసంతో, ఓర్పుతో ఓ యంత్రంలా పనిచేస్తున్నరాజు వాసుకో సమస్యగా పరిణమించాడు.

గతంలోలా చనువుగామాట్లాడేవాడుకాడు. రాజు తీరికయినప్పుడు పలుకరించినా వినీ విననట్లు పోయేవాడు. అదును చూసి మనస్సు నొప్పించే మాటలనేవాడు. ఐనా ఫలితం శూన్యం.

ఆవేళ దీపావళి! ఇద్దరి కూతుళ్ళ, అల్లుళ్ళతో రంగనాథంగారి యిల్లు సందడిగా వుంది. అందరి అవసరాలు తీర్చటం అయినాక రాజు శలవు తీసుకోబోతుంటే అతన్ని చూసేసరికి వాసు నిలువునా కంపించిపోయాడు. కుర్రిళ్లనీరు క్రమ్మింది

"ఇక్కడితో పనులయ్యాయేమిటి? నాల్గు మెతుకులు తిని పడుండు, ఇంటిదగ్గరేముందని?...." ఎంత ఆవేదన కుమ్మరిస్తూ అంత కటువుగా అనగలిగాడో రాజుకొక్కడికే తెలుసు. మనసు ఎప్పుడూ లేనిది చివుక్కుమంది అతనికి. అయినా తలదించుకుని అక్కడినుంచి వెళ్ళిపోయాడు.

దీపావళి ఉత్సాహం వాసులో ఏకోశానా లేదు. కాలుగాలిన పిల్లిలా యిల్లంతా తిరుగుతునే వున్నాడు. ఆవేశం పట్టుదల అతన్ని పిచ్చివాడిని చేస్తున్నాయి. తాను రాజుకి పరుషోక్తులతో పనులు పురమాయిస్తున్నప్పుడు యింట్లో అందరిలోను కనపడే సంతృప్తి అతని కసహ్యం, బాధ కలిగించింది.

రాత్రి బాణాసంచా కాల్పులన్నీ అయిపోయి అంతా పడుకున్నా వాసుకి మాత్రం నిద్రపట్టలేదు. రెండు గంటలు కావచ్చింది. పక్కమీద పడుకున్న ముళ్ళమీదున్నట్లు బాధ పడుతున్నాడు. గదిలోంచి వాకిట్లోకి వచ్చి అలసి సొలసి కటికినేలపై నిద్రపోతున్న రాజుని చూసాడు.

రాజుని ఒప్పించి ఆ యింట్లోనుంచి పంపించటమంటే అతనికి చేతకాదు. ఇక కృత్రిమోపాయముతో నయినాసరే పంపించక తప్పదని నిశ్చయించుకున్నాడు.

ఎదురుగా గదిలో ఒళ్ళుమరచి నిద్రపోతున్న చిన్నక్క, బావ కనిపించారు వాసుకి. ఆ గదిగుమ్మదగ్గరకి వచ్చేసరికి అతనికో ఆలోచన తట్టింది సందేహించకుండ ఆ గది తలుపులు తెరచి లోపలికి వెళ్ళాడు. డ్రాయరుమీద టాయిలెట్ కేసు కనిపించిందతనికి. సాధారణంగా చిన్నక్క పడుకునేముందు తననగలన్నీ అందులో పెడుతుందని వాసుకి తెలుసు. గబగబా ఆకేసును తెరచి సన్నని జిగినీ గొలుసు తీసుకొని బయటకు వచ్చేసాడు.

వెనక ముందు ఆలోచించకుండ ఆ గొలుసు రాజు లాల్చీజేబులో పడేసి గిరుక్కున తన గదికి వెళ్ళిపోయాడు ఎంతో తృప్తిగా వుందిప్పుడతనికి. తన ప్రయత్నం ఫలిస్తుందన్న ఆనందంలో ప్రశాంతంగా నిద్రపోయాడు వాసు.

వాకిట్లో చిన్నక్క గొంతు పెద్దగా వినిపించేవరకు మెలకువ రాలేదు. చెవులు రిక్కించుకొని వింటున్నాడు. తన గొలుసు పోయిందని నానాతిట్లు తిడుతూ ఇల్లదిరిపోయేలా అరుస్తోంది ఆమె. వాసు వాకిట్లోకి వచ్చాడు.

అప్పుడే తల్లి రాజుని పిల్చి, "ఒరేయ్! అబద్ధమాడకుండాచెప్పు. రాత్రి పిల్ల తలుపులు తీసికొని పడుకుంది. ఇంట్లో పడుకున్నది నువ్వుతప్ప మరోడు లేడు. మర్యాదగా తప్పు ఒప్పుకున్నావో తన్నులు తప్పుతాయి. లేకపోతే. పోలీసులకప్పగించి అయ్యగారు తోలాలిపించేస్తారు, మాట్లాడవేం?" అంటోంది.

రాజుముఖం అవమానంతో నల్లబడిపోయింది. వాసువైపుచూడలేక తలదించుకొని "నాకు తెలియదమ్మా! చెయ్యనిపని చేసానని ఎట్లా ఒప్పుకోను?" అన్నాడు.

అనవసరమైన అవకాశం కల్పించటం వాసుకిష్టంలేదు. వెంటనే, "దొంగ దొంగతనం చేశానని ఒప్పుకుంటాడేమిటి? వాడి జేబులు వెతకండి ముందు" అన్నాడు వాసు.

బావమరది మాట తీసుకొని చిన్నబావగారు రాజులాల్చీ జేబులు వెతకసాగాడు. నిర్వికారంగా నిలబడిన రాజు తనజేబులోంచి అతను జిగినీ గొలుసు తీసేసరికి కొయ్యబారిపోయాడు

"దొంగరాస్కెల్! తిన్నయింటి వాసాలెక్కపెడతావురా!"అని దవడ చెళ్ళుమనిపించాడు. ఆ దెబ్బ వాసుకు తగిలినట్లయింది. ఇద్దరికళ్ళ రక్తాశ్రువుల్ని నింపుకున్నాయి.

వాసుతల్లి కాళికావతారమెత్తి నానాతిట్లు తిట్టి"....దరిద్రకొట్టు వెధవలకి చదువుకున్నా జన్మతో వచ్చిన దొంగబుద్ధి లెక్కడికిపోతాయి? పో! మళ్ళీ కనిపిస్తే అయ్యగారితోచెప్పి మాయ మొందిస్తా"అంది.

అంతే కడసారిగా ఒకచూపు వాసువైపు చూసి బరువుగా అడుగులువేస్తూ వెళ్ళిపోయాడు. ఆ అవమానం అతని ఆత్మగౌరవాన్ని కాపాడుతుందనే ఆశ వాసులో కలుగజేసినా నిదారుణమైన అహం మేల్కొన్నప్పుడు కలిగే విపరీతం తీవ్రంగా వుంటుందేమోనన్న భయం కలిగింది.

ఆ సాయంత్రం రాజు యింటికి వెడితే క్రితం రోజునుంచి అతను రాలేదని వాళ్ళ అమ్మ చెప్పింది, వాసు ఏదో పాపంచేసినవాడిలా వణికిపోయాడు. ఊరంతా రాజు కోసం తిరిగాడు.

(తరువాయి 28వ పేజీలో)

నీకు జ్ఞాపకం వుందా? ఓనాడు అడిగేవ్! నీవు వ్రాసిన ఓ కథకి ముగింపు చెప్పమన్నావ్! ఆనాడు చెప్పలేక పోయేను! కథలా చెప్పి నా కళ్ళు తెరవ బోయేవ్? నీ భావం ఆనాడే అర్థం అయింది!.... ఈనాడు నీ ప్రశ్నకి జవాబు చెప్తాను. వింటావా?

"రమణి" చాలా అందమయింది! ఆమె నన్ను ఆకర్షించిందని మీరందరూ అనుకొన్నారు! ఆమెని వివాహం చేసుకొంటానని చెప్పగా నారాయణ ఓ వింత మాట అన్నాడు! "గడ్డిపూలు అందంగా వుంటాయి! అలా అని వాటిని తలలో తురుముకొంటారా!" అంటూ ప్రశ్నించేడు! ఆనాడు నవ్వి వూరుకొన్నాను! ఆ గడ్డిపూలకి సువాసన ద్రవ్యాలు పూసి వింత శోభ సృష్టిద్దామని అనుకొన్నా....

రమణి స్వభావం మంచిదికాదన్న సంగతి నాకు తెలుసు! ఆమె శీలం చెడ్డదనీ తెలుసూ! ఎందరో ఎన్నో విధాల చెప్పేరు! కానీ ఆమెనే ఎందుకు పెళ్ళాడేను? ఆమెని ఓ దారిలో పెట్టగలనన్న విశ్వాసంతోటే అందుకు సిద్ధపడ్డాను! అమె పతిత! కానీ ఆమె అలా అవటానికి కారణం! ఈ సంఘం.... ఈ సంఘంలోని వ్యక్తులేకదూ! ఆమెలో వున్న చిన్న విషబీజాల్ని పెంచి పెద్దచేసి మహావృక్షంగా మార్చేరు! అందమైన ఆడది! అడ్డదార్లు పట్టిన ఆడది! నా దానిగా చేసుకొంటే ఆమె ప్రవర్తన మారి సంసార స్త్రీగా నూతనకాంతుల్ని వెదజల్లుతుందనుకొన్నా.

కానీ.... మానవ ప్రయత్నానికి దైవ ప్రతిష్ఠంభన ఎప్పుడూ వుండేదేగా!

శివా! నా విషయంలో ఆ దైవం మరీ కఠినంగా ప్రవర్తించేడయ్యా! ఆమెలో మార్పు రాకపోవటమే కాకుండా, అమె ప్రవర్తన భరించలేనంత బాధాకరంగా తయారయింది!

నారాయణ చెవితే వినలేదు! నిజంగా నేను మోసపోయేను! ఆమె స్వేచ్ఛా ప్రణయానికి అడ్డు నిలవలేను! ఆ బంధం నుండి విడిపోయి దూరంగా పారిపోవాలనుకున్నా! పారిపోయేను! పిరికివాడిని కదూ!

స్త్రీ హృదయాన్ని అర్థంచేసుకోవటం కష్టంకదూ! కానీ స్త్రీ జాతంతా "రమణి" వంటి వారు కాదు కదూ!!

ఒకటే విచారం! నా ఆశయాలు దెబ్బ తిన్నాయి! మనసారా ప్రేమించిన 'ఆమె' దూరం అయింది! జీవితంలో ఓడిపోయేను!

కానీ.... నేను మూర్ఖుడివికాను శివా! నీ కథలలో మాదిరి ప్రాణం తీసుకోను!

దూరంగా.... మద్రాస్ రాష్ట్రంలో యీ చిన్న పల్లెలో ఓ చిన్న ఉద్యోగం కుదిరింది! నారాయణ వివరాలు చెప్తాడులే!

నన్ను క్షమించవా! హైదరాబాద్‌నుండి వచ్చేటప్పుడు నీకు తెలియజెయ్య లేనా లేదూ!.... తెలియజేస్తే నన్ను కదల నిచ్చేవాడవా! మద్రాసులో నారాయణని కలిసేను!

"ఎప్పుడైనా వీలుచూసుకొని యిక్కడికి రాగలవా? నిన్నెప్పుడూ ఆహ్వానిస్తూనే వుంటుంది నా మనస్సు

ఉండనా మరి

సెలవ్

"నీ"

రఘుచంద్ర

:సమాప్తం:

——:O:——

# పసిడి హృదయాలు

(20 వ పేజీ తరువాయి)

వారంరోజులు గడచిపోయాయి. అతని తల్లి కొడుకుగురించి గోలపెట్టింది. రంగనాధంగారింట్లోకూడా అలజడి బయలుదేరింది. రాజు పోయినదానికంటె అతని గురించి వాసు పిచ్చివాడిలా తిరగటం వాళ్ళను కలత పెట్టింది తండ్రినికూడా ఎదిరించి "ఒక అమాయకుని ప్రాణాన్ని ఉసురుపెట్టుకున్నారు- మీ కడుపు చల్లగా వుంటుందనుకోకండి మీరు పెట్టే కష్టాలు సహించలేక నేనే ఆ దొంగతన అంటకట్టాకుళ్ళిచస్తున్నానిప్పుడు...."అన్నాడు వాసు.

బుద్ధిమంతుడు సుగుణ హృదయుడు అనుకున్న వాసు తెంపిరిలా, నిర్లక్ష్యంగా చదువు మానేసి వూరమ్మట తిరగటం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది.

అంతటితో సరిపోలేదు మతిస్థిమితం లేక తిరుగుతూ ప్రమాదావశత్తు ఒక కారు క్రింద పడ్డాడు. ప్రాణాపాయం కలగక పోయినా పాడులోకాన్ని మర్చిపోగలిగిన స్థితి అతన్నావరించింది.

తనసర్వస్వాన్ని కొడుకుకోసం త్యాగం చేయటానికి సిద్ధంగావున్న రంగనాధంగారి ఆశలు అలాగే వుండిపోయాయి ఫలితం శూన్యం!.... కాలచక్రం తన పనిలో నిమగ్నమైంది.

ఓనాడు వాసుపేర ఒక మనియార్డరు, ఉత్తరం రావటం అందరికి ఆశ్చర్యం కలిగించింది

ఆ ఉత్తరంలో యిలావుంది

"ప్రియ వాసూ! ఇన్ని రోజులనుంచి నే నేమైపోయానో అని కంగారు పడివుంటావు నేనిప్పుడు క్షేమంగానే వున్నాను. నన్నో వ్యక్తిగా తయారు చెయ్యాలని నీవు చేసిన ప్రయత్నాలన్నీ నాకు తెలుసు నీ మనస్సు కిష్టంలేక పోయినా నన్ను మీ యింటినుంచి పంపేయటాని కవలంబించిన పద్ధతులన్నీ నేను సహించగలిగినా మన స్నేహమేఅడ్డువచ్చింది. ఎన్నికష్టాలుపడినా నీవు నాదగ్గరుంటేచాలని తృప్తిపడేవాడిని. కాని, ఆఖరికి దొంగతనం ఆరోపించి నీవు నన్నుబయటకు పంపుతున్నప్పుడు నిజంగా నాకానందం కలిగించేది నా ఆత్మ గౌరవమేనని తెలుసుకున్నాను.

"నాకెంతో ఆనందం కలిగింది ఒక వ్యక్తిగా ఒకచోట బ్రతక

గలిగేవరకు నీకు కనిపించకూడదనే అనుకున్నాను. సమయానికన్నీ కలిసి రావడంతో మిలటరీలో టెక్నికల్ బ్రాంచిలో చేరగలిగాను. నాకిక్కడ మంచి శిక్షణ నిస్తున్నారు కొన్ని నెలలలో సుశిక్షితుడైన వ్యక్తిగా తిరిగి వస్తాను మా అమ్మ నా కోసం బెంగపెట్టుకుని వుంటుంది. ఆమెను కనిపెట్టి ఉండడానికి నీ వున్నావనే ఆశ నాకు ధైర్యాన్నిస్తోంది. నేను పంపిన డబ్బు చూసుకుంటే ఆమె ఆశతోనైనా జీవిస్తుంది.

"నాలో వ్యక్తిత్వ ప్రసాదన చేసిన ప్రేమమూర్తివి నీవు మన హృదయాన్ని యీ అనుబంధం ఎప్పటికీ యిట్లాగే పెనవైచుకొని వుంటుంది. తరచు ఉత్తరాలు వ్రాస్తూండు....

.... నీ ప్రియమైన రాజు"

రంగనాథంగారి హృదయం పశ్చాత్తాపంతో కనుల నీరు కురిపించింది. హఠాత్తుగా దైన ఆయన హృదయంలో వానుని మళ్ళీ మనిషిగా చేయగలది ఆ వుత్తరమే నన్న అకారణ తళుక్కుమంది!

---

## ఔత్సాహిక చిత్రకారుడు

(18 వ పేజీ తరువాయి)

శ్రీ నాగవర్ధన్. గుంటూరులోని శ్రీ బాపిరాజు స్మారక కళా పీఠంలో సభ్యులు. వీరి అభిరుచులు చిత్రకారులతో పరిచయం చిత్ర లేఖనా గ్రంధాలు చదివి కళను వృద్ధిచేసుకోవడం. పిన్న వయస్సులో పెద్ద ప్రతిభ చూపుతున్న శ్రీ నాగవర్ధన్ అచిర కాలంలో యావద్భారత ఖ్యాతి గాంచడంలో ఆశ్చర్యంలేదు.

వీరి చిరునామా :

శ్రీ దాసరి నాగవర్ధనరావు
ఆర్టిస్టు, సెంట్రల్ బ్యాంకు ఎదుటి సందు
క్లాత్ బజార్, గుంటూరు

---

## యువక రచయిత - ప్రేరణ శక్తులు

(17 వ పేజీ తరువాయి)

జ్యోతిని దేశాన వెలిగించింది. ఈర్ష్యా ద్వేష మద మాత్సర్యాలని అది దహించ గలదు. మానవజాతికి సర్వతంత్ర స్వాతంత్ర్యం కావాలంటే, సమస్త దేశాల్లోనూ శాంతి, పరస్పర సామరస్యం కుదురుకోవాలంటే, ధైర్య సాహసాలతో రచనలు సాగించి, నిరాశా నిస్పృహలని కూకటి వేళ్ళతో పెకలించే శక్తి, మన యువరచయితల్లోనే వుంది.

—:O:—

## ప్రకటన

బాపట్ల డిస్ట్రిక్టు మునసబు కోర్టులో
O. S 4/61 E. P 245/62
కాటిగడ్డ బ్రహ్మయ్య - వాది
పువ్వాడ వెంకటప్పయ్య - ప్రతివాది

గుంటూరు డిస్ట్రిక్టు బాపట్ల సబ్ డి॥ లో చేరిన చేర్లచెద్వు గ్రామంలోని ప్రతివాది శాలూకు జప్తు కావలసిన ఆస్తి వివరం.

1) డి॥ నెం॥ 964 రు రు. 53-75 న. పై. శిస్తుగల య 3-98 ట్లు.
2) డి॥ నెం॥ 971/1 రు రు. 27-00 శిస్తుగల 2-13 ట్లలో విక్రయం అయిన య 0-50ట్లు పోను మిగతా య1-63ట్లు
3) డి॥ నెం॥ 973 రు రు 53-44 శిస్తుగల య 4-21 ట్లు.

వెరశి య 9-82 ట్లు
శేరీ మాగాణి భూమి

యీభూమిని Land Mortgage బ్యాంకి వారికి తాకట్టుపెట్టబడి రు. 3500 లు ప్రతివాది అప్పుతీసుకొనియున్నాడు సదరు తాకట్టు బాకీకి లోబడి వేలం కావలెను.

షుమారు కిమ్మతు రు. 2000-00
వేలం వాయిదా 15-4-63

బండారుపల్లి వెంకటేశ్వరరావు
డిక్రీహోల్డరు తరపు అడ్వకేటు

---

## ప్రకటన

మహారాజశ్రీ కృష్ణాజిల్లా యెస్టేట్సు
ఎబాలిషన్ ట్రిబ్యునల్ కోర్టులో
T: O. P. 25 / 63

Between :

నల్లన్ తిగళ్ అప్పన్ వెంకట
వరదాచార్యులు - పిటీషనరు

గన్నవరం తాలూకా ఓంద్రంపాడు తాలూకు కాంపెన్‌శేషన్‌లో పిటీషనరు వాటా నిర్ధారణచేసి declare చేయుటకు పిటీషనరు పెట్టిన పిటీషను 3-4-63 తేదీకి వాయిదా వేయబడినది. ఆక్షేపణ ఉన్నవారు ఆరోజు ఉదయం గం. 11-0 లకు కోర్టువారి ఎదుట తెలుపుకోవలెను

Ac. ఉదయవర్లు,
పిటీషనరు అడ్వకేటు

---

## NOTICE

In the Court of the Estates Abolition Tribunal.
Masulipatam.
T. O. P. 24/63

Between :

V. Venkatachallam
... Petitioner.
And
S. R N. C Tirumala-charyulu and others
... Respondents

The petition filed by the petitioner for recognition of his claim for payment of his share of advance compensation of Rs. 4860-62 nP. relating to the Inam Estate of Gunta Koduru of Gudivada Taluq. stands posted to 1-4-63 for notice. Objections if any have to be filed before the Tribunal by 11 a. m. on 1-4-63.

N. L. NARASIMHA RAO,
Advocate for Petitioner